సాంఘిక ప్రహసనము

సం॥ 455

కాయికప్రసాదము.

మనకందరకు కాయము, మనసు, ఆత్మ యున్నవని దెలియు వివాదమనవసరము. భేదమువిశదము. అన్యోన్యాభిప్రాయములకెడము లేదు. భేదమున్నను పరస్పరమైత్రి గలదనుట నిస్సంశయంబు. ఒకస్థితి మరియొకస్థితికి విజృంభణము కలుగఁ జేయును. లేక బలహీనము కలుగఁజేయును. మనశ్శక్తికలు కాయికకర్మలచే చాలవఱకు సఫలీకృతములగు చున్నవి. మానసిక భావములు నయనాగి విస్ఫారితములచేతను, ముఖవైఖరిచేతను బాహ్యప్రదర్శనము లగుచున్నవి. ప్రచండమైన యాకస్మిక సంభ్రమములు ప్రాణహానికలుగ జేయుటయుకలదు. దీర్ఘాలోచనలు కాయమున కలసటగల్గించును. శిరోవేదనమునకు మూలమగును. శరీరము కాయికకర్మలచే నలసట పొందిన మానసికకర్మక్రమముగ జరుగదు. క్రిక్కిరిసిన గదులలో గూర్చుండిన శరీరసుఖముండదు. చింతనాప్రవాహమున కానక ట్టయగును. కాయికరోగములు మానసికరోగములకు బుట్టినిల్లగును. కాయముయొక్క యంగోపాంగములకు బాధకలిగిన [illegible]రము లేర్పడును. రక్తప్రసరణమందు గాని, [illegible]ర్ణమార్గమందుగాని, స్వీకార [illegible]గాని వృద్ధియేని వికృతములుద్భవించిన

ఒక బోధకుడు బాలురను నిర్దయగా శిక్షించిన బాలబోధకు డారోజు భార్యతో తగవులాడిన కారణముచే, భార్యమీదికోపము బాలురమీదజూపెనని జెప్పుట సహజము. ఇందుకొంతవరకు నిజమున్నది. కలెక్టరుగారి యనుగ్రహము పొందవలెనని వారి గుమాస్తాలు భోజనానంతరము జూచుటలేదా! బడికంతులందరు బోధకులకు బాలు పెరుగు మొదలైన యేర్పాట్లు జేసి, భోజనానంతరము, లేతతమలపాకులు సువాసనగల వక్కపొడుము నిచ్చుచు తమగ్రామములోనుండు బోధపాఠశాలలో తమకుద్యోగమిప్పింపవలనని కోరుటలేక! శరీరస్థితికి మానసికస్థితికి సంబంధమున్నదనుట యందరికి విశదమే. ఈవిషయమే మానసతత్వానుగుణ్యము. శీతోష్ణస్థితులు, శబ్దము, సమితి పీడనము, దృశ్యప్రదర్శకములు, వీనిచే మానసిక మార్పులు గలుగునుట విశదము.

సీ. బాగాను మురుగులు బాగదిదెమ్మను
భోజనానంతరం భోధకుసతి
పెద్దకాపునడిగి పెరుగు తెచ్చి
పెద్దపాత్రులుతెచ్చి పెదలక్ష
కమ్మనిన బాలు కమ్మయమ్మగి జే
[illegible]
ఫలమాలానుసా [illegible]
[illegible]
ముఖపైఖరి జూచి [illegible] వేసి
బతులస[illegible] బసకినాను

దొరగారొకదినాన దొరసానిసన్నిధి
సరసంబులాడేటి సమయమునను

గీ. అయ్యకిరంపుకాలముగదా యయ్యొయిపుడు
వేతనమునాకు జాలదు వేడుకొందు
నసిగుమాస్త యడుగగా నగవుచోను
చిత్తవృత్తిజూచి యడుగుట చిత్రమౌనె.

విద్యావిషయమై పైజెప్పబడిన విషయముల ప్రాముఖ్యత యింతింతయని జెప్పదరమా? బోధకులీవిషయమందు శ్రద్ధవహించిరియని చెప్పుట చిత్రమే! కాయికసుస్థితి, దుస్థితి మానసిక స్థితుల నుద్రేకించును. బోధకుడశ్రద్ధచే నేరస్థుడగుచున్నాడు. పూర్వకాలమందు బడిపంతులు, భయంకరమైన చేతికఱ్ఱను ఝళిపించుచు బాలుని జడిపించుచు బ్రహ్మరాక్షసునివలె బాలలోకమునకు గనపడునుగదా! కాయికస్థితులచేతను, వెలుతురుగాలి తరగతులలో సుస్థితిగ లేకపోవుటచేతను, 12 గంటలకాలము బడియావరణములో దిక్కులేక పడియుండుటచేతను, ఎలు త్తికూకలింటచేతను, దీనిచే గలిగిన నలసటచేతను, బాలవిద్యార్థులు మానిమొద్దులవలె కనబడక నెల్లుకనబడినారియ్యా! బోధకులే వారిస్థితిదుస్థితికి కల్పించినది. బోధకులకు, పోషకులకు బాధ్యతలు లేకపోలేదు.

యువకులకంటె బాలురకు బాహ్యప్రాపంచిక ప్రదర్శనములవలన నుద్రేకము కల్గుట సాధారణము. సాధారణమేగాక సహజమైనదిగనుక కాయిక పరిశీలనవిధంబైన భాగములుగకుండ శాస్త్రపరిపాలనము క్రమముగా నేర్పాటు

సేయవలయు. ఇటు జేసినగాని మానసికమును క్రమమార్గమం దునడపి, సుకర్మలనుసేయు ప్రయత్నములయం దిచ్ఛనుకలుగ జేయుట దుష్కరమగును.

విద్యాశాలలారోగ్య ధర్మముల ననుసరించియుండవలెను. జీవకళాపూర్ణమైయుండవలెను. సూర్యరశ్మిశుద్ధవాయువు, యుష్ణము సమృద్ధిగ నుండవలెను. పూర్వకాలమందు కళాశాలలు పాఠశాలలు మొదలైనవి యెట్లుండినవో యరయుదగు. ఆశ్రమముతో జేరినయుద్యానము, తటాక, దేవాలయములతో కన్నులపండుగగ నుండెను. బోధనవిస్తరించిన చెట్లనీడలక్రింద వలసినంతగాలియు, వలసినంత వెలుతురును, వలసినంత స్థలమును పాఠశాలాభవనము నాక్రమించుకొనియుండెను. బోధన వేకువను, సాయంత్రమునను జరుగుచుండెను. పుస్తకములు లేవు. శరీరవ్యాయామములు మెండు. మంచికాలమందు, వర్షాకాలమందు బోధనమంటపములలోనుండెడివి. కాయిక మానసిక పరిశ్రమలు పరస్పర బోధనాంశములు బోధనావిషయములలో కొన్నిటిని ఉదహరించెదను.

పుస్తకభాండాగారములు: —

1. వాచకము.
2. వాక్ప్రదర్శనము.
3. భాషాజ్ఞానము.

గృహనిర్వాహకవిషయములు

1. కుట్టుపని - ప్రాలుపని - లేసుకుట్టు - మొ.
2. మంచములల్లుట.

3. పాకము. (వంటపని)
4. పానీయములు జేయుట (షర్బతులు మొ.)
5. సువాసనద్రవ్యముల నేర్పరచుట.
6. పూలతో చెండ్లు-మాలలు మొ. కట్టుట
7. జడలల్లుట.
8. రంగులు వేయుట.
9. కాటుక తయారు జేయుట.

చేతిపనులు :—

1. చిత్రలేఖనము.
2. బంకమట్టిపనులు.
3. వడ్రంగము (కర్రలమీద నగిసీలు జెక్కుట.)
4. బొమ్మలు జేయుట.
5. లతలు మొదలగువాటికి వ్రాయుట జెక్కుట.
6. కాకితపుపనులు. (పుష్పములు - చెట్లు - మొ. కట్టుట)
7. బొంతపనులు (పుష్పములు - పక్షులు. మొ. జేయుట)

విశ్రాంతికి, ఆనందమును గలుగజేయునవి :—

1. నీటిబుగ్గలు కట్టుట.
2. గారడీవిద్యలు.
3. కోడిపందెములు.
4. వినోదములు మొ.

శాస్త్రవాచకపాఠములు :—

1. నగలు చేయుట.
2. ఇండ్లనలంకరించుట.
3. వెండిపనులు.
4. లోహములనుగురించిన జ్ఞానము.
5. పూసలు మొదలగువాటికి రంగులు వేయుట.
6. గనులను గురించిన పరిజ్ఞానము.
7. తోటపని-వృక్షశాస్త్రము.
8. ముద్రలనుగురించిన జ్ఞానము. (ముద్రలు వేయువిధము.)

సంగీతము :—

1. గాత్రసాధకము.
2. యంత్రసహాయము.
3. జలతరంగిణి. మొ.

నాటకప్రదర్శనము :—

శరీరపరిశ్రమ-ఆటలు. దేశీయ కసరత్తులు. మొ.

భారతవర్షములో తండ్రుల వృత్తిని పుత్రులవలంబించుచుండిరి. విద్యాభ్యాసదశలో నాయావృత్తులకు తగిన యభ్యాసములు బాలురకు కలుగుచుండెడిది. ఈకాలమందుగల పారిశ్రామిక పాఠశాలలాకాలమందు లేవు. అనవసరమగు నీకాలపు విద్యయు లేదు. ఆకాలపు వృత్తియు లేదు. ఇబ్బంది బ్రతుకాయెను. ఇబ్బందివారికి పూటయన్నము లేదాయెను. బీదఱికము హెచ్చెను. కట్టుగుడ్డలేని, తినుకూడు లేక యవస్థవచ్చెను.

బుద్ధుడు పాఠశాలకు వెళ్ళి, వ్రాతయు, గణితమును, వాచకము ను ప్రారంభతరగతులయందు నేర్చినటులు కానవచ్చుచున్నది. పంచతంత్రము, హితోపదేశము కథలుకూడ జెప్పుచుండిరి యనుటకు నిదర్శనములున్నవి. ఒక బోధకునికి యనేక తరగతులున్నపుడు చిన్నతరగతుల బాలురకు పైతరగతుల బడిపెద్దలు విద్యగరపుచున్నట్లనేకనిదర్శనము లున్నవి.

ఇటీవల శాయికతత్త్వమును గూర్చి శ్రద్ధ పుచ్చుకొనుటకు ప్రయత్నించుచున్నారు. విద్యాధికారులు పాఠశాలాధికారులను శ్రద్ధతీసుకొనుటకు ప్రయత్నములు సేయవలెనని ప్రోత్సాహపరచుచున్నారు. ఆయధికారులు ద్రవ్యము వెచ్చించుటకు ముక్కులు సేస్పెదరు. శారీరక కాయిక, మానసిక శిక్షణముల కభ్యసించ్చారయని దలంచరు. శీతకాలము బాలురను కూర్చుండబెట్టి యుపన్యాసంబుల బోలు బోధనను సేయుట యనుచితము. జ్ఞానమును నేర్పుటకు సాధనములు నుకాణములు గావు. బల్లలో బల్లలవిషయమై పుచ్చుకొను శ్రద్ధ శాలలయందు పుచ్చుకొనుట కనబడదు. లంబాడిస్త్రీల మాదిరిపుట్టుటకు వచ్చుట మనమెరుంగుదుము. అనేకరోగముల కొకమందున్నదని వెల్లడి సేయును. ఏకమూలికా ప్రయోగము కాబోలు. ఏల వైద్యశాలలు? బాలురకందర కొక విధమైన బల్లల నేర్పాటుసేయుదురు. ఈ బల్లలు లావుల వారికి సరియగును. పొడుగులవారికి యనవసరము. వృథాఖర్చు. ప్రతాపమిందులో యెక్కువ. విద్యాబోధన తక్కువ. పటాటోపమునకు ఖర్చుచేయుట వింత. మరియు విద్యాశాఖవారి

బలవంతమున డ్రిల్ నేర్పెదరు. నిర్జీవకళతో గూడిన వ్యాయామముగ కనబడును. ఊపిరితిత్తులు లేని యుపాధ్యాయుడేమి డ్రిల్ నేర్పును. గాత్రింట్లు సున్నయగునని పౌర్ణిమ యమావాస్యలకు డ్రిల్ నేర్పి శోధకుని కండ్లలో దుమ్ముచల్లును. ఆటలు, ఆటలు, ఏర్పఱచిన యాటలు. ఇవియే యావశ్యకములు ఇవియే కాయధర్మములకు సానుకూలమైనవి. ఇవియే మనసున కింపైనవి. మనసున్నదని బోధకుడు తలంచుచున్నాడా? బాలురకంత యదృష్టమున్నదా? ఇవియే మనోకాయముల మైత్రిని బలపఱచునవి. ధైర్యము, సాహసము, యోర్పు, దయ, యిట్టి సుగుణసంపద బాలక్రీడలయందు విజృంభించును. వీటికి మించదువు, యో బోధకులారా! శ్రీరామ, కృష్ణుల బాలజీవితములను పఠించి కృతార్థులై జన్మమును పావనము జేసికొనరాదా?

ఇందులో కాయకవృద్ధి మాత్రము బలమైన మనసు శుష్కించును. మనసుమాత్రము వృద్ధియైన కాయము శుష్కించును. ఈరెండు క్రమశిక్షకు లోబడనియెడల వికృతములగును. ఇవి పరస్పరాభివృద్ధికి కారణము లగును. క్రమశిక్ష కాయమానసికములను విస్తృతించును. ఒండొంటిని ప్రేరేపించును. మానసికము నుపేక్షజేయుట శ్రేయస్కరముగాదు. మనసు సారథి. కాయము రథము. మనసెట్లుద్రిప్పిన కాయమట్లు దిరుగును. క్రమశిక్ష లేనిమనసు పాడగును. శూన్యమగును.

ఒకశిశువునకు జననకాలమందు కాయిక, మానసిక శక్తులు వ్యక్తస్థితిలోనున్నవి. మరియవి యంతర్గతమై యున్నవి.

ఉన్నట్లు తెలియవు. దైనికాభివృద్ధిచే శక్తిద్వయములు బహిర్గతమగును. మాటలాడుటకును, నడచుటకును, తినుటకును, కాయికశక్తులు క్రమముగా వెలువడునట్లు మానసికశక్తులు వానిననుసరించే బహిర్గతమగును. అస్థులు, ఉపాస్థులు, కండరములు, నాడులు, మెదడు ప్రారంభస్థితియందున్నవి. పూర్ణమైనవి అయినను లేతరికము. ఎన్నికణములు యువకునికి నుండవలెనో యన్నియు యున్నవి. అయితే విస్తృతమగును. కాయశిక్ష గాదు, మానసిక శిక్షగాదు. మానవశిక్షయని బోధకు తెలియంగవలయు.

మేధస్సుమనస్సుతో లంకెవడియున్నది. మనసు ఆత్మతో లంకెవడియున్నది. మనసునాడి మండలాగ్రముచే లంకెపడినది. ఆత్మమనసుతో సంకల్పము, భావము, చింతనము, వీనిచే లంకెవడి బుద్ధిచేసెరుగును. మొదటివిషయమునకు నిదర్శనములెవ్వి? మేధస్సునకపాయము ప్రాప్తించిన మనసుచెడునను విశదము. విషజ్వరములచేతను, మరియు తీవ్రమైన కాయికరోగములచేతను మేధస్సుచెడి పిచ్చియెత్తుటగలదు. కపాలమునకు వెనుకభాగమున తీవ్రమైనదెబ్బ తగిలిన దృష్టిబోవును. శిరస్సుయొక్క యూర్ధ్వభాగమందుదెబ్బ తగిలిన మూర్తి మత్త్వజ్ఞానము బోవుటగలదు. కణతలక్రిందభాగమునకు అపాయము కలిగిన వాక్శక్తిబోవును. మేధస్సునాడీమండలమునకు ప్రధానాంగము. మేధస్సునాడీమండలములోని నాడుల నొండొంటితో మైత్రి సలుపును.

ఇయ్యది మేధస్సుయొక్క ముఖ్యధర్మము. నాడులన్ని యీ కాయమంతా వలవలె నెనగొనియున్నవి.

శరీరముపై చర్మముమీద 'క' యనుచోట కందిరీగ వాలినది. 'చ' యను జ్ఞానవాహి మెదడులో 'గ' యనుచోటికి వార్తను గొనిపోవును. ఇంద్రియ గోచరమైనది. ఈవార్త మరల 'ట' కు గొనిపోబడును. 'డ' యను చలననాడి 'త' యను బాహుకండరముకు వార్తను గొనిపోవును. ఇది యాజ్ఞ. బాహుకండరము సంకోచించి [illegible] కందిరీగను [illegible] వేయును 'దప' యను జ్ఞాననాడి మరల [illegible] వార్తను [illegible] చేయును.

ఒక విద్యార్థి కుర్చీ మీద కూర్చుండి మరియొక విద్యార్థి పుస్తకము సంపాదించవలెనని కోరెను.

'క' యనునది బల్లమీది పుస్తకము. 'చ' ద్రష్టయైన నాడి. పుస్తకమున్నదని [illegible] 'ట' కు వార్త పంపినది. ఈవార్త పంపునప్పుడు 'గ' అను చోట బుద్ధికి తెలిసిన 'డ' యనుచలననాడి పుస్తకము సంపాదించు ప్రయత్నము చేయుచుండగా 'త' యను చలననాడిద్వారా కూర్చి [illegible] వచ్చెను. ప్రయత్నమాగిపోయినది. ఆగిపోయినది 'దప' ద్వారా తెలిసినది.

ఈ దృష్టాంతములు స్పష్టముగనున్నవని నమ్ముచున్నాను.

మెదడుయొక్క వివిధ భాగములు వివిధ శరీర భాగములతో నుత్తర ప్రత్యుత్తరములు సల్పును. స్పర్శతలమని యు, దృశ్యతలమనియు, శ్రోత్రతలమనియు, జిహ్వాతలమని

యు, ఘ్రాణితలమనియు కల[illegible]. మరియు ముఖమునకు, గొం తుకకు, కాలుసేతులకు గొనిపో[illegible] చలననాడుల, తలముగల [illegible]. సంశ్లేషతలములున్నవి. ఇయ్యదియే స్త్రీని కలుగసేయు తలము.

ఈజ్ఞాన [illegible] [illegible] [illegible]ధము [illegible] యోగి[illegible]ను ? అనేక తలములు [illegible] సిద్ధ [illegible] తెల్పెను. ఏతినా, భావన కల్పములను స్వా[illegible]సము[illegible] [illegible]కలనట లేక[illegible] [illegible] సేయవచ్చును. [illegible]ము సేయు పు[illegible] భాగమెక్కు వగా [illegible] సేయ[illegible] [illegible] [illegible] తలమునకు బని యిచ్చుటకు [illegible] తే వే[illegible] వేగముగా [illegible]చెయుచ వచ్చునని తెల[illegible] కూడదు. [illegible] [illegible] వచ్చునని దలపవలెను.

నాడులు దే[illegible] [illegible]వేతములు. [illegible] యేకమార్గితిని బట్టును. బాహ్య[illegible] [illegible] ధనమును తెలుపునది జ్ఞాననా డులు. ఆజ్ఞలను సాగించునవి చలననాడులు. ఈరెంటిని స్త్రీ సలుపునవి [illegible]మునాడులు. [illegible] మిత్రనాడులు. మిత్రనాడు లనేకములు మెదడులోనున్నవి. వెన్నుగొట్టము, వెన్నుపాము నాడము డలాగములే. [illegible]నను [illegible] ప్రతిష్ఠితము గోచరమగును. గోళమునకు, పామునకు గోచరముగావు. స్మృతి, విస్మృతి మయములు. నాడుల విస్మృతిమువలన నాడులు శాఖోపశాఖలుగా వృద్ధిబొంది శరీరమంతట వ్యాపిం చియున్నవి. కాలుకదల్చుట జరుగ నెరవేరుటకు సాధుకూల ములు గనుక నాడమండలమునకు [illegible] మనసరము.

క్రమశిక్షయే గాక ఆరోగ్యమవసరము. ఆరోగ్యసాధనము లెవ్వియనిన (1) సుపోషణ (2) మంచి యభ్యాసములు. (3) నిద్ర. (4) పరిశుభ్రత. (5) శరీరసాధనములు. (6) దేహమనోపరిశ్రమలు. (7) విశ్రాంతి. (8) దైనికచర్యలమార్పులు.

శరీర పరిమాణమునకును మానసిక శక్తికిని విశేష సంబంధముండునట్లు కానరాదు. వామనమూర్తు లఖండప్రజ్ఞా విశేషముగలవారుగా నగపడుట సహజము. పరిమాణమెట్లుండినను శక్తులయందు బలహీన ముండకూడదు. బలహీనమునకు కారణము లెయ్యవి? (1) నిస్సారమైన యాహారము (2) వస్త్రహీనము (3) మలినవాయువును శ్వాసించుట (4) దేహ యపరిశుభ్రత. శరీరవ్యాయామములు లేకపోవుట చేత కాయవిస్తృతి యుండదు. ఇట్టిలోపములచే నావరింపబడిన పరమార్థ్యాభ్యాసికులెట్లు మానసికవిస్తృతముగల్గుదురు? ఇట్టి స్థితికి బాధ్యులెవ్వరు? ఆలోచింపుడు. ఇందులకు జవాబు మీకు వదలిపెట్టుదను.

కాయలోపములకును బోధకునికి నెట్టిసంబంధము లున్నవి? ఇవియు బోధకుని బాధ్యతలేనా? "అయ్యో! బోధకా! నీకేలయీగతి, చెపుమా! నిన్నులోకము తిరస్కరించుటలేదా? అందరినోళ్లలో పడు చున్నావే ఈ బోధకుడు కూడ తోడి బోధకులను దూషు చున్నాడే. అబ్బబ్బా! మరియొకవృత్తి చూచుకొనుట సరియగు" నని వేనవేలుగా దలంపులుపుట్టక మానవు. మనలోపములను మనము దెలిసికొని సవరణజేయుటకు ప్రయత్నములు సేయ

వలెను. ఆత్మలోపములను దెలియనివాడెట్టివృత్తి నవలంబించి నను నాత్మద్రోహి గనుక నేజెప్పు విషయములలో క్రోధావేశముగలిగిన, బోధకులారా, ప్రశాంతమును దెచ్చుకొనుడు.

శోధకులు, బోధకులు, పోషకులు కాయికలోపముల నరయదగుననుట కర్తవ్యము కాయలోపములచేగల్గు మానసికలోపముల దెలియజాలక బోధకునికి యావేశముగల్గి బాలవిద్యార్థులను దొంగలనియు, మొద్దులనియు, సోమరులనియు, తెలివిహీనులనియు నిందించుట యక్రమము. ఓ బోధకా! నీవు గుండెలమీద జేయివైచి యీశ్వరుని సన్నిధానమున బాలవిద్యార్థుల మానసికలోపములకు కారణములు [illegible] వరకు కాయికలోపములని దెలిసికొనుటకనేక ప్రయత్నములు జేసినట్లు జెప్పగలవా? ఆలోపముల నివారణకై యెట్టిప్రయత్నములు జేసినది జెప్పగలవా? ఇట్లుచేయక పూటకూళ్లమ్మ వలె నుండుట ధర్మముకాదు.

బాలవిద్యార్థికిగాని వాని పోషకులకుగాని సందేహమున కేమాత్ర మెడమియ్యని లోపములుండవచ్చును. చిత్తచాంచల్యముండవచ్చును. ప్రకృతియందు లోపముండవచ్చును. లోపములు పైభాగమందున్నవా? లేక వేళ్ళు పాతినవా?

కాయిక లోపముగల బాలురను సానుకూలమైనస్థలమందు కూర్చుండబెట్టవలెను. బోధనాంశములను స్పష్టముగాను, తిన్నగాను బోధించవలెను. నల్లబల్లమీది వ్రాతబాగుగనుండవలెను. హస్తాలెడముగా నుండవలెను.

బాలురు తమ కోపములను కనబఱచరు. బోధకుడు బాలురనాడీమండలమునకు సానుకూలమైన స్థితులున్నవా లేవాయని తెలిసికొనవలెను. నాడీమండలము బాహ్యప్రపంచముతో కలసియున్నది గనుక నాడీబలమునకు దుస్థితిగలిగిన బాహ్యప్రపంచమందలి విషయములు వికృతముగా కనబడును. కొన్ని విషయములున్నట్లు తెలియనే తెలియవు. జ్ఞాననాడుల ద్వారా వెళ్ళవలసినవి వెళ్ళవు గనుక కొంతయజ్ఞానమే సంభవించును. చెవిటివారికి సంశయము హెచ్చు. మానసికస్థితి కాయిక దుస్థితిని ననుసరించియుండును. కోపోద్రేకము మానసికము. అజీర్ణబాధచే నవస్థపడువారికి కోపము, యోర్పులేమితనము అధికతమముగా నుండును.

కొడవలితో చెవ్వైన తలగోకగించుకొనునా? ఏదైన నేమియని యుందురా? ఇంతమాత్రము తెలియకపోయెగా? నాలుగురిజిస్టర్లు, 15 కోచితోపిల్లలు, కర్ణంగారియనుగు, బడిపంతులు, ఇవి పాఠశాలయగునా? వేనవేలుబస్తు, యిట్టిబళ్లున్నవిగా? దేశమా? ఇవి కుక్కగొడుగులవలె గ్రామదిబ్బలమీద పెరుగుచున్నవి. సంఖ్యనుజూచి సంతసమొందుట యెంతవెఱ్ఱితనము. పికిలిపురుగులు, ద్రవ్యనష్టము, బాలజీవననష్టము, మూఢజనుల కన్నులకగోచరము.

నాడుల బలహీనముచేత కోపము సహజమగుచున్నది. విద్వాంసులు విశాఖపట్టణమును జేరుదురు.

మద్దెలవాడు మద్దెలను వాయించును. ఆయాతరంగములు బయలుదేరును. ఇయ్యది బాహ్యప్రపంచస్థితి. తరంగ

ములు కర్ణభేరికి తగులును. జ్ఞాననాడులద్వారా మానసేంద్రియమునకు దెలియును. శబ్దనిరూపణమగును. తరంగములు శబ్దముకాదు. జ్ఞాననాడుల యుద్రేకము శబ్దముకాదు. మెదడుయొక్క జీవకణముల యుద్రేకము శబ్దముగాదు. శబ్దము బాహ్యప్రపంచిక, కాయికస్థితులవలన కలిగిన మానసికదృశ్యము.

బోధకులారా! మనలను సమావేశపరచు మానసిక ప్రసాదమునుగురించి చింతనము చేయుదము.

107H2